
హంస
మా అక్షరం... సామాన్యుడి గళం వాయిస్

కర్నూలు | నంద్యాల

శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

## కమనీయం.. మహానందీశ్వరుడి కళ్యాణం



మహానంది, ఫిబ్రవరి 27 (హంస వాయిస్): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానందీశ్వరుడు దంపతులకు కళ్యాణోత్సవాన్ని కనులు పండుగ నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి కళ్యాణోత్సవం ప్రారంభమైంది. 2లో..

## నిధులు లేక అర్థాంతరంగా ఆగిన పాఠశాల భవనం

- నిధులు మంజూరు అయ్యేనా...?
- భవన నిర్మాణం సాగేనా..?
- సుమారు 2వేల మందికి పైగా విద్యార్థులు
- 2.32 కోట్ల నిధులకు సంబంధించి ప్రతిపాదనలు
- 1.10 కోట్ల నిధులు వృధాగా నీరు గారే పరిస్థితి

2లో..





హోళగుంద, ఫిబ్రవరి 27 (హంస వాయిస్): రాష్ట్రంలోనే నాలుగు మాధ్యమాలు కలిగి రెండు వేలకు పైగా విద్యార్థులకు విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాలగా హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్తింపు పొందింది.ఈ పాఠశాల నందు తెలుగు, కన్నడ, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాలలో సుమారు 2వేల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 2వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ఈ పాఠశాలకు గత ప్రభుత్వం నాడు - నేడు పథకం ద్వారా అదనపు గదులు నిర్మాణం చేపట్టుటకు 2.32 కోట్ల నిధులకు సంబంధించి ప్రతిపాదనలు పంపడం జరిగింది.



2లో..

## మహానందిలో ఎద్దుల పోటీలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

మహానంది, ఫిబ్రవరి 27 (హంస వాయిస్): మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం మహానంది పుణ్యక్షేత్రం నందు నిర్వహించిన అఖిలభారత ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలను రాష్ట్ర న్యాయశాఖ – మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఈ ఎద్దుల పోటీలు కేవలం సంప్రదాయ క్రీడ మాత్రమే కాకుండా, రైతులకు -పశుసంవర్ధక రంగానికి మద్దతునందించే గొప్ప కార్యక్రమని, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు, ఈ పోటీలు వ్యవసాయాన్ని, ఆరోగ్యవంతమైన పశుపోషణను, రైతుల ఆసక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు.

## కొత్త కూలీరెట్ల జీవో విడుదల చేసే వరకు పోరాటం

- పెంచిన కొత్త కూలిరేట్లు అమలు చేయాలి
- కూలీలందరికీ న్యాయం చేయాలి
- 14 నెలలవుతున్నా పెరిగిన కూలి ఇవ్వడం లేదని ఫైర్
- రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లలేని సేవ చేస్తున్నారు
- వస్తువులను చేరవేసే దాంట్లో కీలక పాత్ర
- అరియర్స్ కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్

4లో..

## వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతాం

- ఉమర్ అరబిక్ పాఠశాలను మరల ఎయిడెడ్ పాఠశాలగా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తాం
- ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



2లో..



# మహానందిలో ఎద్దుల పోటీలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

**మహానంది, ఫిబ్రవరి 27 (హంస వాయిస్):**

మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం మహానంది పుణ్యక్షేత్రం నందు నిర్వహించిన అఖిలభారత ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలను రాష్ట్ర న్యాయశాఖ - మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఈ ఎద్దుల పోటీలు కేవలం సంప్రదాయ క్రీడ మాత్రమే కాకుండా, రైతులకు పశుసంవర్ధక రంగానికి మద్దతునందించే గొప్ప కార్యక్రమని, గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు, ఈ పోటీలు వ్యవసాయాన్ని, ఆరోగ్యవంతమైన పశుపోషణను, రైతుల ఆసక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు. గ్రామీణ సంప్రదాయాలను, రైతుల అభివృద్ధిని, పశుసంవర్ధకాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వివరించారు. ఈ కార్యక్రమంలో కొట్టాల శివ నాగిరెడ్డి , ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి , అడ్వకేట్ మిట్నాల రాజేశ్వర్ రెడ్డి , కొట్టాల రాజేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల టీడీపీ నాయకులు బుడ్డా రెడ్డి శ్రీనివాస రెడ్డి, చంద్రమౌళీశ్వర రెడ్డి, గంగిశెట్టి మల్లికార్జునరావు, సుదర్శన్ రెడ్డి, భక్తులు, రైతులు పాల్గొని ఉత్సాహంగా ఎద్దుల పంద్యాలను తిలకించారు.





# నిధులు లేక అర్ధాంతరంగా ఆగిన పాఠశాల భవనం

**హోళగుంద, ఫిబ్రవరి 27 (హంస వాయిస్):**

రాష్ట్రంలోనే నాలుగు మాధ్యమాలు కలిగి రెండు వేలకు పైగా విద్యార్థులకు విద్యను అందిస్తున్న ఏకైక పాఠశాలగా హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్తింపు పొందింది.ఈ పాఠశాల నందు తెలుగు, కన్నడ, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాలలో సుమారు 2వేల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 2వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ఈ పాఠశాలకు గత ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా అదనపు గదులు నిర్మాణం చేపట్టుటకు 2.32 కోట్ల నిధులకు సంబంధించి ప్రతిపాదనలు పంపడం జరిగింది. గత ప్రభుత్వం పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు మొదటి విడతగా 1.10 కోట్లు నిధులు మంజూరు చేయడంతో ఆ నిధుల ద్వారా అరకొరగా భవన నిర్మాణాలు చేపట్టడంతో ఆ భవనాలు పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టుటకు ప్రభుత్వము నిధులను మంజూరు చేయనుందా.. అర్ధాంతరంగా ఆగిన పాఠశాల భవన నిర్మాణాలు పూర్తికానున్నాయా... అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వము నిధులు మంజూరు చేయకపోతే భవన నిర్మాణాలు, ప్రభుత్వం మంజూరు చేసిన 1.10 కోట్ల నిధులు వృధాగా నీరు గారే పరిస్థితి నెలకొంది. అరకొరగా నిర్మాణం చేపట్టిన పాఠశాల అదనపు భవన నిర్మాణాలకు జిల్లా సంబంధిత అధికారులు దృష్టి సారించి నిధులు మంజూరు చేసి పాఠశాల భవనాలను పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పథకంలో ఎంపిక కావడంతో పీఎం శ్రీ నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు మరో 63 లక్షల అదనపు నిదులను మంజూరు చేయడం జరిగింది. ఆ నిధులలో 23 లక్షల రూపాయలతో పాఠశాలలో గ్రంథాలయ భవనం నిర్మాణ పనులు జరగుతున్నాయి. నూతనంగా నిర్మాణం చేపడుతున్న గ్రంథాలయ భవనం నాణ్యత లోపించిందని భవన నిర్మాణానికి వేసిన పిల్లర్లకు నాణ్యత లోపించడంతో సిమెంట్ పూతలతో భవన నిర్మాణం సాగుతుందని సంబంధిత అధికారులు భవన నిర్మాణం నాణ్యతగా చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. నూతనంగా నిర్మాణం చేపడుతున్న గ్రంథాలయ భవన నిర్మాణ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ ను వివరణ కోరగా భవన నిర్మాణాన్ని నాణ్యతగా నిర్మాణం చేపడుతున్నామని సిమెంట్ ఒక్కటే ఓపిసి సిమెంట్ వాడడం లేదని సమాధానం ఇచ్చారు. నిధులు లేక అర్ధాంతరంగా ఆగిన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించి నిధులు మంజూరు చేసి, తరగతి గదులను అందుబాటులోకి తీసుకోరావాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు కోరుతున్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతాం

**కర్నూలు, ఫిబ్రవరి 27 (హంస వాయిస్):**

వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.. గురువారం స్థానిక ఉస్మానియా కాలేజ్ రోడ్డు లో ఉన్నటువంటి ఉమర్ అరబిక్ పాఠశాల ప్రాంగణాన్ని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ పరిశీలించి, ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు .. ఈ సందర్భంగా ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ పూర్వకాలంలో మన పెద్దవాళ్లు ముందుగానే ఆలోచించి రాబోయే రోజులలో కేవలం చదువు మాత్రమే సమాజంలో సమానత్వం తీసుకొని రాగలరని భావించి 102 సంవత్సరాల కిందటే ఈ పాఠశాలను తీసుకొని వచ్చారన్నారు.. చదువును ఉచితంగా ఇస్తే సమాజం బాగుపడుతుందన్నారు.. మహానుభావులు డాక్టర్.అబ్దుల్ హక్ గారు అంజునన్ ఇ ఇస్లామియా ఆర్గనైజేషన్ ను స్థాపించారన్నారు.. ఈ ఆర్గనైజేషన్ ద్వారా ఎలిమెంటరీ స్కూల్, హై స్కూల్, యునాని కాలేజ్ లు ఉన్నాయన్నారు.. విద్యారంగంలో గణనీయంగా, సాంకేతిక మార్పులు వస్తున్నాయని దానికి అనుగుణంగా మనం కూడా మార్పు చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు... గతంలో ఇంటర్ అయిపోయిన తర్వాత ఇంజనీరింగ్ లో ఏ బ్రాంచ్ తీసుకోవాలని ఆలోచన చేసేవారని, ఇప్పటి కాలంలో 6 వ తరగతి నుండే పిల్లవాడు ఐఐటి కి వెళ్లాలా ? నీట్ కి వెళ్లాలా ?? అనే లక్ష్యాలను వారి తల్లితండ్రులు వారి పిల్లల చిన్న వయసులోనే నిర్దేశిస్తున్నారన్నారు.. మొన్నటివరకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ సైన్స్ ఇంజనీరింగ్ లు కోర్సు లు టాప్ లో ఉండేవని ఇప్పుడు రోబోటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లు వచ్చాయని వంద మంది చేసే పని కేవలం ఒకరు మాత్రమే చేయగలుగుతారన్నారు... ఈ విధంగా మనం కూడా జీవితంలో ట్రెడిషనల్ గా కాకుండా కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. ఈ ఇన్స్టిట్యూషన్ వక్ఫ్ బోర్డు డైరెక్ట్ మేనేజ్మెంట్ లో ఉన్నపటికీ స్కూల్ ను మేనేజ్ చేయడం, చదివిపించడం అనేది మాత్రం అంజునన్ ఇ ఇస్లామియా ఆర్గనైజేషన్ చేస్తుందన్నారు.. ఈ పాఠశాల ఎయిడెడ్ పాఠశాల గా ఉండే సందర్భంలో పేదరికం పిల్లలు విద్యను అభ్యసించేవారని, తల్లిదండ్రులు పనులకు వెళితే వారి పిల్లలు పాఠశాలకు వెళ్లి అక్కడనే భోజనం చేసేవారని, పిల్లలకు ప్రభుత్వమే ఉచితంగా డ్రస్ లు , పుస్తకాలు ఇచ్చేవారన్నారు.. కానీ గత ప్రభుత్వం నాన్ ఎయిడెడ్ గా చేసినందున పాఠశాలలో చదివే విద్యార్థులకు వచ్చే మిడ్ డే మీల్స్, ఉచిత పుస్తకాలు, స్కూల్ డ్రస్ లు నిలిచిపోయాయని ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులను సైతం ప్రభుత్వానికి సరెండర్ చేశారన్నారు... సంబంధిత విషయాలు అన్నిటిని రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళి ఈ పాఠశాలకు పూర్వపు వైభవం వచ్చేలా తిరిగి ఎయిడెడ్ పాఠశాలగా తీసుకొని వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు..ఇక్కడ విద్యార్థులు ఉర్దూ, పర్షియన్ భాషలను ఏ విధంగా చదువుతున్నారో దానితో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా తేవడానికి ప్రయత్నం చేస్తామన్నారు. గతంలో ఈ పాఠశాలలో 1000 విద్యార్థులు చదివేవారు, ఇప్పుడు ప్రస్తుతం 250 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారని ఈ విద్యార్థులను గణనీయంగా పెంచే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.. మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో మరల ఈ పాఠశాలకు పూర్వపు వైభవం తీసుకొని వస్తామన్నారు. ఈ స్కూల్ కమిటీ వారు ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయాలని కోరియున్నారని, ఇంగ్లీష్ మీడియం పెట్టడం వల్ల విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఈ స్కూల్లో చేరే అవకాశం ఉందన్నారు. ఇందుకు గాను వక్ఫ్ బోర్డ్, ప్రభుత్వ సహకారంతో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అందుకొరకు గాను ఈ కమిటీ వారు డిఈఓ కు ప్రతిపాదనలు కూడా ఇవ్వబోతున్నారన్నారు. ప్రత్యేకమైన ఫ్యాకల్టీ ఈ స్కూల్లో ఎవరైతే ఉన్నారో వారు యధాతథంగా వారి పని వారు చేసుకుంటూ ఉండవచ్చు వాళ్లు అరబిక్ నేర్పించుకోవచ్చు, పర్షియన్ నేర్పించుకోవచ్చు, దానికి దీనికి సంబంధం లేకుండా ప్రత్యేకంగా ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వము ద్వారా తెప్పించి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలకు విద్యను అందించాలన్న ఉద్దేశంతో ఆనాటి మహానుభావులు ఇలాంటి ఆర్గనైజేషన్స్ ఏర్పాటు చేశారన్నారు. ఈ పాఠశాలలో చదివి వ్యాపారవేత్తలుగా, పారిశ్రామిక వేతలుగా , ఉన్నత స్థాయిలో ఉన్న వారందరూ పెద్ద మనసుతో ఈ ఇన్స్టిట్యూషన్ ను ఆదుకోవలసిన సమయం వచ్చిందన్నారు. స్థానిక మంత్రివర్యులు కూడా ఇన్స్టిట్యూషన్ అభివృద్ధికి తోడ్పడాలని తను కోరుతానని తెలియజేశారు.. అనంతరం పాఠశాల స్టాఫ్ రూమ్, వాష్ రూమ్, తరగతి గదులను పరిశీలించి అక్కడే ఉన్న పేరెంట్స్, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సబీహా పర్వీన్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, అంజునన్ ఇ ఇస్లామియా ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..






# అహోబిలం చేరుకున్న పారువేట ఉత్సవ పల్లకి ఉత్సవమూర్తులకు వైభవంగా సంప్రోక్షణ

: ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి పారువేట ఉత్సవ పల్లకి గురువారం తెల్లవారుజామున అహోబిల క్షేత్రం చేరుకుంది. అహోబిలం చేరుకోగానే విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం తెలుపు పై ఆసీనులైన అహోబిలేశ్వరులకు విద్యుత్ ఏ డి ఈ, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవపల్లకి అహోబిల ఆలయం చేరుకోగానే ఆలయ ప్రధాన అర్చకులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మేళతా ళాలతో ఊరేగింపుగా ఆలయం చేరుకుంది. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తులను ఆలయంలో వేదమంత్రాల నడుమ ఉత్సవమూర్తులను అభిషేకిం చి స్వామివారి ఎదుట సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన ప్రారంభమైన ఈ పారువేట ఉత్సవ శ్రీ జ్వాలా నరసింహస్వామి, ప్రహ్లాద వరద స్వాములుమూడుమండలాల్లో45 రోజులపాటు33 గ్రామాలలోపర్యటించి గ్రామాలనుండిభక్తులుమార్చినెలలో జరిగేస్వామివారిబ్రహ్మోత్సవాలకు భక్తులుస్వయంగా ఆహ్వానించారు

# కంది పూత దశలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**కొత్తపల్లి , పిబ్రవరి 27 (హంస వాయిస్ ):**

కొత్తపల్లి మండలంలో కొక్కరంచ మరియు దుద్యాల గ్రామాల యందు మండల సాయి అధికారి మహేష్ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి హేమలత మాట్లాడుతూ కంది సాగులో పూత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుతం కంది పంట పూత దశలో ఉన్నందున కంది పూత దశలో వచ్చే మచ్చల పురుగు నివారణకు నోవాల్యూ రాన్ లేదా ఇండాక్సా కార్బ్ లేదా స్పైనోసాడ్ పురుగు మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మహేష్మాట్లాడుతూ పొలం కలిగి ఉన్నరైతులందరూ స్థానిక రైతు సేవ కేంద్రం సంపాదించి రైతు సంఖ్యా పొందాలని రైతులకు తెలియజేశారు. ఈ విశిష్ట సంఖ్య ఆధారంగానే ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పంటల బీమా పంట నష్టపరిహారం లాంటి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలియజేశారు. పాడి పంటలు మాసాంతపు పత్రిక కొరకు రైతులు సంవత్సరం చందా రూ" 300 చెల్లించి ప్రతి నెల మ్యాగజైన్ పొందవలెనని రైతులకు తెలిపారు.వీటిలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం, నూతన వంగడాలు వాటి వివరాలు పంటల యాజమాన్య పద్ధతులు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది అశోక్, శేషు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.







# భక్తజనంతో మహానంది కిటకిట

మహానంది, ఫిబ్రవరి 27(హంస వాయిస్): మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మహానంది ఆలయంలో భక్తజనంతో పోటెత్తింది వేలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు లక్షలాదిగా తరలి రావడంతో ఎటు చూసినా భక్తజనసంద్రమే కనిపించింది. బుధవారం వేకువజాము నుంచి గురువారం రాత్రి వరకు నిరంతరంగా దర్శనం కొనసాగగా సాధారణ, ప్రత్యేక, శీఘ్ర దర్శనం క్యూలైన్లు రద్దీగా కనిపించాయి. ఆలయ ఏవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. ఏవో వై మధు, మల్లయ్య, సుబ్బారెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాత్రి లింగోద్భావ సమయంలో ఒకేసారి భక్తులు పోటెత్తారు.3

# ఎమ్మెల్యేల కోటాలో బెస్తలకు ఎమ్మెల్సీ కేటాయించాలి

**- ఆంధ్రప్రదేశ్ బెస్త సంఘం రాష్ట్ర కో కన్వీనర్ పి టి సాయి ప్రదీప్**



**కర్నూలు, ఫిబ్రవరి 27 (హంస వాయిస్):**

కర్నూల్ స్థానిక బిర్లా కాంపౌండ్ నందు ఆంధ్రప్రదేశ్ బెస్త సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెస్తలు ఇంతవరకు రాజ్యసభ కానీ పార్లమెంట్ గాని ఎమ్మెల్యేలుగా ఎమ్మెల్సీలుగా ఇంతవరకు చట్టసభల్లో అడుగు పెట్టలేదని. మరియు రాష్ట్ర చైర్మన్లు గాని రాష్ట్ర స్థాయి డైరెక్టర్లు పోస్టులలో అవకాశం కల్పించలేదని అలాగే రాష్ట్ర బెస్త ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని రాష్ట్రంలో ఉన్న బేస్తలంత కూటమి అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించారని అయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేల కోట కింద ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో ఒకటి బెస్తలకు కేటాయించి సామాజిక న్యాయానికి పెద్ద పీఠ వేస్తారని ఆశిస్తున్నామని .బెస్తలకు అవకాశం ఇవ్వటం వల్ల ఎంబీసీ కులాలకు కూడా అవకాశం ఇచ్చినట్టు ఉంటుందని(మత్స్యకారుల)న్యాయం చేసిన వారు అవుతారని అయన అభిప్రాయపడ్డారు. కావున కూటమి ప్రభుత్వం బెస్తలకు ఎమ్మెల్సీ సీటు కేటాయించి రాష్ట్రములోని బెస్తలకు భరోసా ఇవ్వాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బేస్త సంఘం నాయకులు రాయలసీమ ఇంచార్జి మీదుతూరి శ్రీనివాసులు, బెస్త సాధికార కమిటి జిల్లా అధ్యక్షులు పీజీ వెంకటేష్, బెస్త సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 27 (హంస వాయిస్ ) : స్థానిక ఎద్దుల పాపమ్మ పెద్ద మద్దులేటి రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆళ్లగడ్డ సెంటర్ నెంబర్ 22028. మార్చి 1 వ తేది నుండి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపర్నెంట్ మహేశ్వర్ రెడ్డి డిపార్ట్మెంటల్ అధికారి శ్రీనివాసులు బుధవారం తెలిపారు ఈ సెంటర్ నందు ప్రథమ సంవత్సర విద్యార్థులు 268, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 232, ప్రైవేటు విద్యార్థులు 10 మంది పరీక్షలు రాస్తున్నారని, పరీక్షలకు సంబంధించి అన్ని గదులను శుభ్రం చేయించడం, బెంచీలు ఏర్పాటు చేయించడం, ప్రతి రూము నందు లైట్లు,ఫ్యాన్లు, సీసీ కెమెరాలు అమర్చడము, మంచినీటి వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆది, సోమవారంలలో వచ్చిన ప్రశ్నాపత్రములను స్థానిక తాలుకా పోలీస్ స్టేషన్ నందు భద్రపరచడమైనదని వారు తెలిపారు.



# సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 27 (హంస వాయిస్)::**
పట్టణంలోని ఉపకారాగారాన్ని కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారం లోని ముద్దాయిలతో మాట్లాడుతూ కారాగారంలోని న్యాయ సహాయ కేంద్రం ముద్దాయిలకు ఉచితమైన న్యాయ సహాయం అందజేస్తుందన్నారు. ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందన్నారు. ఏదైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే న్యాయ సహాయ కేంద్రం ద్వారా సహాయాన్ని పొందవచ్చన్నారు. ముద్దాయిల యొక్క కేసులకు సంబంధించి వాయిదా వివరాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. అలాగే న్యాయవాది ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా న్యాయవాది లేనట్లయితే ఆర్థిక సోమత లేని వారి కోసం న్యాయ సేవ సంస్థల ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ఆన్‌లైన్‌నెంబర్ 15100 ద్వారాసేవలనుఅభ్యర్థించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ సహాయకేంద్రంన్యాయవాది షాహినా బేగం,ఇంచార్జ్ఉపకారాధికారి సుబ్బయ్య పాలొన్నారు.

# కొత్త కూలీరెట్ల జీవో విడుదల చేసే వరకు పోరాటం

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 27 ( హంస వాయిస్ ):**
హమాలీల కూలిరేట్లకు సంబంధించిన పెంచిన కొత్త కూలిరేట్లకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని సి ఐ టి యు నగర ఉపాధ్యక్షులు కే రామకృష్ణ ఏపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు నగరంలోని ఏ క్యాంపు దగ్గర ఉండే సివిల్ సప్లై ఎమ్మెల్యేస్ పాయింటు దగ్గర పి సోల్మాన్ రాజు అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే రామకృష్ణ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అగ్రిమెంట్ ముగిసిపోయిన కూడా 14 నెలలు అవుతున్న వారి పెరిగినటువంటి ధరలు కనుగుణంగా జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుంది అని విమర్శించారు. అలాగే రెండు సంవత్సరాలకు ఒక సారి అగ్రిమెంటు ప్రకారం పెరిగినటువంటి అది కూడా నామినల్ గా పెంచుతున్నారు మూడు రూపాయలు నుండి ఐదు రూపాయల వరకు మాత్రమే పెంచుతున్నారు ఇది కార్మికులకు సరిపోవడం లేదు ఇప్పుడు ఉన్నటువంటి రేట్ల ప్రకారం చూసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీలకు 30 రూపాయల నుండి 40 రూపాయల వరకు పెంచి ఇస్తే తప్ప వారి యొక్క జీవనం సాగదు అని ఆయన అన్నారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతుందన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం పెంచినటువంటి దానికి కూడా పెంచినటువంటి కూలి రేట్లు రూ 25 నుండి 28 సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లలేని సేవ చేస్తున్నారని ప్రజలకు నిత్యవసర వస్తువులను చేరవేసే దాంట్లో వారి పాత్ర ముఖ్యమైందని ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే పెట్టేటువంటి హమాలీల పట్ల నిర్లక్ష్యం తగదని ఆయన డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. బోనస్ స్వీట్స్ కుట్టుకూలీ తో పాటు పెంచి ఇవ్వాలని వారు పెరుగునటువంటి కూలీల రేట్ల తో పాటు 14 నెలలకు సంబంధించిన అరియర్స్ కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బజారి సోల్మాన్ రాజు ఆర్ చంద్ర కర్నూల్ ఎం ఎల్ ఎస్ పాయింట్ యూనియన్ సెక్రటరీ సోలమన్ రాజు ,శివ, వినయ్,ప్రకాష్,రమేష్,శ్రీను, ఎం రాజు , వెంకటేష్ బాలరాజు మహేంద్ర డి సూరి మద్దిలేటి సుధాకర్ బి దేవరాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు.




## మూడు నెలల ఉపాధి హామీ పథకం

# వేతనాలు అందజేయాలి: సిపిఐ

**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 27(హంస వాయిస్ ):** వలసలు నివారించడంలో ఉపాధి హామీ పథకం సక్రమంగా నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి రాజీవ్ ఉపాధి హామీ కూలీలతో కలసి నిరసన వ్యక్తం చేశారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వలసలు నివారణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది ఉపాధి హామీ పనులు ప్రారంభించి మూడు నెలలు గడిచినప్పటికీ ఒక్క నెల వేతనాలు అది కూడా ఒక వ్యక్తికి వారానికి 400 రూపాయలు ఇవ్వడం సిగ్గుచేటని ఇంతవరకు బకాయి పడ్డ రెండు నెలల వేతనాన్ని కూలీల ఖాతాలో జమ చేయాలి 200 రోజులు పని దినాలు కల్పించాలని అలాగే ఒక వ్యక్తికి ఒక రోజుకి 600 రూపాయలు కూలి ఇవ్వాలని 10 15 రోజుల లలో వారి ఖాతాలో మొత్తాన్ని జమ చేయాలని ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు ప్రతి ఒక్కరికి అందజేయాలని కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రమాదానికి గురైన వెంటనే ప్రథమ చికిత్స అందేలాగా మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని




ప్రమాదవశత్తు మరణిస్తే కూడా 20 లక్షలు ఎక్స్గ్రేషియా కుటుంబంలో వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వేసవికాలం కాబట్టి తాగడానికి నీటి సౌకర్యం కల్పించాలని పని మధ్యలో విశ్రాంతి తీసుకోవడానికి ప్రతి ఐదు మందికి ఒక తార్పాలియన్ ఇవ్వాలని శాశ్వతంగా వలసలను నివారించాలంటే కర్నూలు జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను నూతన పారిశ్రమలపై దృష్టి పెట్టాలనివారు తద్వారా యువతకు ఉద్యోగాలు. ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయం మెరుగుపడి వలసల నుండి శాశ్వత పరిష్కారం పొందచ్చని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు మాధవ్ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# బ్రహ్మోత్సవాలకు యూకేఐ కమిషనర్ దంపతులు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 27 (హంస వాయిస్):** అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు యూకే ఐ కమిషనర్ జితేంద్ర ఓజా దంపతులను మనీ ఆర్ సుదర్శన్ ఆహ్వానించారు ఈ మేరకు మనియార్ సుదర్శన్ యూకేఐ కమిషనర్ దంపతులకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు మార్చి మూడో తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు 15వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి అహోబిలం బ్రహ్మోత్సవాలకు యూకే ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇచ్చిన విషయం తెలిసిందే

# ఉయ్యాలవాడ మండల వాసి ఆత్మహత్య



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 27 (హంస వాయిస్):** జమ్మలమడుగు రైల్వేస్టేషన్లో ఉయ్యాలవాడ మండలం కాకరవాడ గ్రామ నివాసి హరీష్ రెడ్డి (27) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు మృతునికి ఉద్యోగం రాలేదన్న మనస్థాపంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అక్కడి పోలీసులు తెలిపారు దీంతో కాకరవాడ గ్రామంలో విషాద ఛాయలు ఆలుముకున్నాయి



# దెబ్బతిన్న బాచుపల్లి అహోబిలం రోడ్డు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 27 (హంస వాయిస్)**

ఆళ్లగడ్డ మండలం బాచుపల్లి నుంచి బాచేపల్లి తండా మీదుగా అహోబిలం వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు ఈ దారిలో నిత్యం పెద్ద సంఖ్యలు వాహనాలు వెళ్తుంటాయి రోడ్డు అధ్వాన్న స్థితిలో ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి మలుపులలో కంపచెట్లు కూడా అధికంగా పెరిగాయి అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు







# మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

**కర్నూలు, ఫిబ్రవరి 27 (హంస వాయిస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తన పర్యటనలో భాగంగా నంద్యాల తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రివర్యులు నశ్యం మహ్మద్ ఫరుక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ గా షేక్ అబ్దుల్ అజీజ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత నంద్యాలకు తొలిసారి విచ్చేసిన సందర్భంగా నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇమాముల సంఘం నాయకులు ముస్లిం మైనారిటీల సమస్యలను రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , షేక్ అబ్దుల్ అజీజ్ దృష్టికి తీసుకువచ్చారు. మస్జీద్ నందు విధులు నిర్వహిస్తున్న ఇమాముల మౌజన్ల గౌరవేతనం, ముస్లిం మైనారిటీల విద్య, ఉపాధి అవకాశాలు, వక్ఫ్ భూముల పరిరక్షణ, మసీదుల అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు అలాగే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూముల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ముస్లిం మైనారిటీల నాయకులు, ఇమామ్‌లు, టిడిపి కౌన్సిలర్లు , టిడిపి నాయకులు వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ బ్రహ్మంగారి కళ్యాణోత్సవం




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 27 (హంస వాయిస్):**
**ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూపకాలనీ లో వెలిసిన కాళికామాత ఆలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి గోవిందమాంబకు కళ్యాణోత్సవాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వేద పండితులచే తీర్థప్రసాదాలను అందుకున్నారు**

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

**కర్నూలు, ఫిబ్రవరి 27 (హంస వాయిస్)::**

రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు అనగా మార్చి 1, 2025 నుండి 31.05.2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపుకు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీచేసినట్లు కర్నూలు సమాచార శాఖ డిఐపీఆర్వో జయమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లాలో ప్రస్తుతం ఫిబ్రవరి 28, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు వాలిడిటీ కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 1, 2025 నుండి 31.05.2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారి




సంస్థలో పని చేయుచున్న, తొలగించిన జర్నలిస్టుల వివరాలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, కర్నూలు వారి కార్యాలయంలో అందచేయాలని డిఐపీఆర్వో ఆ ప్రకటనలో తెలియజేశారు.

# కోయిల్ అల్వార్ కార్యక్రమం

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 27 (హంస వాయిస్):**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో మార్చి రెండవ తేదీన కోయిల్ అల్వార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు వేణుగోపాలం గురువారం తెలిపారు కోయిల్ అంటే గుడి అల్వార్ అంటే భక్తుడని ఆ రోజున కోయిల్ అల్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రధానంగా గుడిని శుద్ధి చేసే కార్యక్రమాన్ని చేపడతామని ఆ రోజున మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 7 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం ఉండదని ఆయన తెలిపారు భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు



# భక్తులతో కిటకిటలాడిన ఇస్కాన్ మందిరం

**అల్లగడ్డ ఫిబ్రవరి 27 (హంస వాయిస్): ళ్లగడ్డ అహోబిలం రహదారిలోని హరినగరం వద్ద వెలిసిన ఇస్కాన్ మందిరం భక్తులతో కిటకిటలాడింది అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆరువేట ఉత్సవ పల్లకి గురువారం తెల్లవారుజామున అక్కడికి చేరుకోవడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవ పల్లకి స్వాగతం పలికారు ఇస్కాన్ మందిరం నిర్వాహకుడు కేశవ చంద్ర ప్రభుదాస్ ఉత్సవ పల్లకి హారతులు ఇచ్చి భక్తుని చాటుకున్నారు ఇస్కాన్ మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి అనంతరం స్వామి పల్లకి అహోబిలానికి బయలుదేరింది**



# విద్యతోనే మంచి భవిష్యత్తు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 27 (హంస వాయిస్)**

: విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని అలగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గంగన్న తెలిపారు గురువారము పడకల్లా అంబేద్కర్ రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థినిలకు గురువారం ప్యాడ్లు పెన్నులను అందించారు మార్చి ఒకటో తేదీ నుంచి జరుగు పోయే ఇంటర్ పరీక్షలను మంచిగా వ్రాయాలని ఆయన సూచించారు ఇంటర్ విద్య భవిష్యత్తుకు మలుపు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విజయలక్ష్మి నాగ మస్తాన్ వెంకటసుబ్బయ్య కల్లు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రశేఖర్ ఆజాద్ ఆ పేరు వింటే

# తెల్ల దొరల వెన్నులో వణుకు పుట్టేది

**హాలహర్వి ఫిబ్రవరి 27 ( హంస వాయిస్):**

-హాలహర్వి మండల పరిధిలో నిట్రవట్టి గ్రామంలో ఉన్న " ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ" కాలానుగుణ వసతి గృహము నందు ఉపాధ్యాయులు కె. అయ్యనగౌడ్, కేర్ టేకర్ భంగి లక్ష్మన్న ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన చంద్రశేఖర్ ఆజాద్ 1906 జూలై 23న మధ్యప్రదేశ్ లోని అలీరాజ్ పూర్ జిల్లాలో జన్మించాడు. చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో చేరారు. దేశ స్వేచ్ఛ కోసం చనిపోవడమే అంటే ప్రజల హృదయాల్లో శాశ్వతంగా జీవించడమే అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ చివరి శ్వాస వరకు



నా దేశ స్వాతంత్రం కోసం పోరాడుతానని అన్నాడు. భగత్ సింగ్ తో చేయి కలిపి అతని సాయుధ విభాగానికి కమాండర్ ఇన్ చీఫ్ గా వ్యవహరించారు.24 ఏళ్లకే వీరమరణం పొందారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు స్వాతంత్ర్య ఉద్యమ వీరుడు ధీరుడు చంద్రశేఖర్ ఆజాద్ కు నివాళి అర్పించారు.

# శ్రీ గాదిలింగేశ్వర స్వామి రథోత్సవం కు ఆలూరు ఎమ్మెల్యే ని ఆహ్వానించిన గూళ్యం వైయస్సార్ నాయకులు....



**హాలహర్వి ఫిబ్రవరి 27 ( హంస వాయిస్):**

హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలోని గురు శిష్యులు శ్రీ గాదిలింగేశ్వర స్వామి, శ్రీ సిద్దేశ్వర స్వామి జోడు రథోత్సవం తేది 04032025 నా సాయంకాలం 6 గంటలకు రథోత్సవం అంగరంగ వైభవంగా జరుగును ఈ రథోత్సవమును చూడడానికి మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ,మన రాష్ట్రం నుండి లక్షలాది భక్తులు వస్తారు. శ్రీ గాది లింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటే కోరిన కోరికలు తీర్చే దేవుడు శ్రీ గాదిలింగేశ్వరుడు. గురువారం గూళ్యం గ్రామం నుండి వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీ గాదిలింగేశ్వర స్వామి జోడు రథోత్సవానికి ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ని ఆహ్వానించడమైనది.ఈ కార్యక్రమంలో వీరేశప్ప,కె. కుమారస్వామి, ఎల్లప్ప,ఈరప్ప, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# చీటర్ కమ్మరి పరమేష్ ను అరెస్టు చేయాలి

**- ఎస్ఐ అండతోనే నిందితుడు క్వాషి పిటిషన్ దాఖలు అని బాధితుడి ఆవేదన**

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 27 (హంస వాయిస్):**

పెద్దకడబూరు, మండల కేంద్రంలో చీటింగ్ నకిలీ ఫోర్జరీ ఫేక్ పట్టాలు తయారుచేసి చేసి ఇచ్చి మళ్ళీ బాధితున్నే, బెదిరిస్తూ దౌర్జన్యం చేస్తున్న, ఈకేసులో నిందితుడైన సిపిఎం జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు అని చెప్పుకుంటున్న కమ్మరి పరమేష్ ను ఎస్ఐ రంజన్ రెడ్డి, వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని బాధితుడు బోయ నరసింహుల, గురువారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ ముందు డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా, బోయ నరసింహులు స్థానిక పెద్దకడబూరు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ముందు మీడియాతో మాట్లాడుతూ ఇరుకు మట్టి మిద్దె లో నివసిస్తున్న నేను స్వయంగా కమ్మరి పరమేష్ ఆయనే నా దగ్గరకు వచ్చి ఇలా ఇరుకు గృహంలో. ఎన్ని రోజులు కాపురం చేస్తావని, ఎన్నాళ్లు ఇలాగే ఉంటావని నన్ను మాయ మాటలతో నమ్మబలికించి నా దగ్గర 2 లక్షల 80 వేల రూపాయలు నగదు తీసుకొని నాకే బెదిరిస్తున్నారు అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. నా




కుటుంబ సభ్యుల నలుగురి పేర్లపై నాలుగు ఫేక్ ఇంటి పట్టాలు అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఇచ్చాడని సర్వే నెంబర్ 377 లో, సదరు పట్టలకు స్థలం చూపి హద్దులు వేయండి అని స్థానిక మండల రెవెన్యూ అధికారులు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులను కోరగా నా పట్టాలు పరిశీలించిన, రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 377 చెరువు అని చెరువుకు పట్టాలు ఎవరిచ్చారు అని పైగా ఇవి నకిలీ ఫోర్జరీ పట్టాలని తేల్చి చెప్పడంతో పట్టాలి ఇచ్చిన కమ్మరి పరమేష్ దగ్గరకు వెళ్లి అడగగా పట్టాలు నకిలీవని ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని, నీకు నా స్థలంలో 5 సెంట్లు, స్థలం ఇస్తానని ఒప్పుకొని ఇవ్వకుండ పైగా నన్నే ఎస్ఐ నిరంజన్ రెడ్డి దగ్గరికి పిలిపించి బూతులు తిట్టించడమే కాకుండా నన్ను బెదిరిస్తూ భయపెడుతున్న కమ్మరి పరమేష్ పై ఇదే నెలలో 17022025.తేదీన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సుదీర్ఘంగా చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నేను ఆయన హామీ మేరకు వేచి చూస్తున్నానని బాధితుడు తెలిపాడు.

ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ డిమాండ్

# పాఠ్యాంశాలలో,మతభావాల ను చేర్చడం మానివేయాలి

**కర్నూలు కలెక్టరేట్ , ఫిబ్రవరి 27 (హంస వాయిస్):**

నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తక్షణమే ఉపసంహరించాలని, పాఠ్యాంశాల రూపకల్పనలో మత విశ్వాసాలను చెరుస్తున్న కేంద్ర ప్రభుత్వం కుట్రలను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ గట్టు తిమ్మప్ప అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి టి ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం ఏసేపు, హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం 1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, డీటీఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరాముడు , పిడిస్ యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణ మాట్లాడారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, జాతీయ విద్యావిధానం 2020 పేరిట కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల పై పెత్తనం చెలాయిస్తూ వుందని, విద్యారంగంలో రాష్ట్రాల హక్కులను హరిస్తు, విద్యాహక్కు 2009 లోని విధానాలను కాల రాస్తు వుందని, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని హరించి వేస్తూ వుందని విమర్శించారు. ఫలితంగా ప్రభుత్వ విద్యా పేద, దళిత వర్గాల వారికి దూరమవుతూ వుందని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే తాను చేస్తున్న ప్రజా వ్యతిరేక




విద్యా విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున దేశ వ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి వెంకటనారాయణమ్మ వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో డీటీఫ్ బాధ్యులు రోశన్న, ఏవి సుబ్బరాయుడు, ఏపీటీఎఫ్ బాధ్యులు డేవిడ్ రవి, సురేష్, పాల్గొన్నారు.

# గోరంట్ల మాధవ్ ఇంటికి విజయవాడ పోలీసులు

**- విచారణ కోసం నోటీసులు**

మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఇంటికి విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు వెళ్లారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35/3 కింద నోటీసులు అందజేశారు. మార్చి 5న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని తెలిపారు. పోలీసులు ఇచ్చిన నోటీసుల వివరాల ప్రకారం... పోక్సో కేసుకు సంబంధించి నవంబర్ 2, 2024న సైబర్ క్రైమ్ పీఎస్‌లో మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో విచారించేందుకు... తాజాగా విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు మాధవ్ కు నోటీసులు ఇచ్చారు.

మాధవ్ రియాక్షన్ ఇదే...

విజయవాడ పోలీసుల నోటీసులపై గోరంట్ల మాధవ్ స్పందించారు. న్యాయ నిపుణులను సంప్రదించి... కేసును ఎదుర్కొంటానని చెప్పారు. అరెస్టులకు అదిరేది, బెదిరేది లేదని స్పష్టం చేశారు. పోక్సో కేసులోని బాధితుల పేర్లు చెప్పానని తనపై కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. కానీ ఇదే కేసుపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ , హోం మంత్రి అనిత కూడా కూడా మాట్లాడారని.. వారిపై కూడా కేసులు నమోదు చేసి.. విచారించాల్సిన అవసరం ఉందన్నారు.

రాజ్యాంగం ప్రసాదించిన భావప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారంటూ కూటమి ప్రభుత్వంపై మాధవ్ మండిపడ్డారు. పోక్సో కేసులో ప్రింట్ మీడియాలో సోషల్ మీడియాలో వచ్చిన పేర్లను మాత్రమే తాను ప్రస్తావించానన్నారు. ఇవే పేర్లను కూటమిలోని నేతలు కూడా చెప్పారని... వారికి కూడా నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొద్దిరోజులుగా వైసీపీ నేతల కేసులపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెడుతున్నారు. ఇటీవలనే వల్లభనేని వంశీని అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్నారు. అంతేకాకుండా గురువారం పోసాని మురళీకృష్ణను కూడా అరెస్ట్ చేశారు. ఇదిలా ఉండగానే... మాధవ్ కు నోటీసులు ఇవ్వటం చర్చనీయాంశంగా మారింది. మార్చి 5వ తేదీన జరిగే విచారణకు మాధవ్ హాజరవుతారా..? లేక ఇంకేమైనా నిర్ణయం తీసుకుంటారా..? అనేది చూడాలి...!







## కర్నూలు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు

# మోహన్ గౌడ్ సన్మానం కార్యక్రమం

*కర్నూలు , ఫిబ్రవరి 27 (హంస వాయిస్) : వైఎస్ఆర్సిపి యువ స్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు మోహన్ గౌడ్ ఈరోజు ఎస్ వి మోహన్ రెడ్డి ఛాంబర్ లో తమ అభిమాన నాయకులు ఎస్ వి మోహన్ రెడ్డి నీ సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి






**- *పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ డిమాండ్**

కర్నూలు , ఫిబ్రవరి 27 (హంస వాయిస్): రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్.యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. గురువారం నాడు మంగళగిరి లోని విద్యా భవన్ నందు పాఠశాల విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ.సుబ్బారెడ్డి గారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త ఉన్న కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ భాష్యం శ్రీ చైతన్య ఆక్స్ఫర్డ్ రవీంద్ర కేకేఆర్ వంటి మరియు కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు 2025 -26 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించారని అన్నారు. కార్పొరేట్ సంస్థల వారు బహిరంగంగా కరపత్రాలు, ఫ్లెక్సీలు వేసి అడ్మిషన్ల కొరకు ఎలక్షన్ ప్రచారం రీతిలో కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ది ఢిల్లీ పబ్లిక్ స్కూల్, దిక్రీడో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ ,ఇంటర్నేషనల్ స్కూల్, అని ప్రచారం నిర్వహిస్తూ ఐఐటి త్రిబుల్ ఐటీ ఫౌండేషన్ లాంటి కోర్సులు ఎల్కేజీ నుండే ప్రారంభిస్తున్నామని తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ఆర్థికమే ధ్యేయంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సరైనటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించి,చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్ల పేర్లతో పిఆర్ఓ లను ,ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ముందస్తు అక్రమ అడ్మిషన్ ఫీజులతో పాటు,స్పెషల్ ఫీజు,పుస్తకాల ఫీజులని విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉధృతమైన ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు.

# కమనీయం.. మహానందీశ్వరుడి కళ్యాణం



మహానంది, ఫిబ్రవరి 27 (హంస వాయిస్): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహానందీశ్వరుడు దంపతులకు కళ్యాణోత్సవాన్ని కనులు పండుగ నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి కళ్యాణోత్సవం ప్రారంభమైంది. వేదమంత్రోత్సవాలనుతో ఆలయ ప్రాంగణాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. లక్షలాదిమంది భక్తజనం మధ్య నూతన వధూవరులైన మహానంది తీసుకొని దంపతులు ముత్యాల తలంబ్రాలతో మురిసిపోయారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, కళ్యాణం దాతలు ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, పండిత, అర్చక బృందం ముందుగా నూతన వధూవరులకు అలంకారణమండపం నుంచి తీసుకొని వచ్చి రాజగోపురం ముందు ఎదుర్కోళ్ల ఉత్సవం చేపట్టారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద గణపతి పూజ, పుణ్యహావచన, మాంగళ్య ధారణ పూజలు చేపట్టారు. వరుడు మహానందిశ్వరుని తరుపున గుండుపాపల, గుండంపాడు కు చెందిన పెళ్ళి పెద్దలు నిశ్చితార్థం జరిపి ఆలయం నుండి వస్త్ర,పుష్ప,ఫల,తాంబూల,సహితముగా,ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలతో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి, దంపతులతో పాటు కళ్యాణ దాతలైన వెంకయ్య చౌదరి జయలక్ష్మి దంపతులు, డిల్లీ మాధవ రెడ్డి,స్వరూప దంపతులు, ఆర్డీవో దంపతులు వేద,వాద్య ఘోషలతో భక్తుల శివపంచాక్షరీ హోరులో ఎదురు కోళ్ళు జరుపుకుని కళ్యాణ మంటపం చేరుకుని గణపతి పూజ పుణ్యాహవాచనం,పీఠార్చన,కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, కన్యాదానం చేశారు.శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల కళ్యాణ మహోత్సవం తెల్లవారుజామున 3.30నుండి 6.30 వరకు మూడు గంటల పాటు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు ఓంకారం వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అందరం మహానంది ఈశ్వరుని దంపతులకు గురువారం రాత్రి పుష్ప పల్లకిలో విహరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల రవిశంకర్ అవధాని రుత్వికులు స్వామివారి దంపతులను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేకంగా తయారు చేయించిన పుష్పల్లకిలో కొలువు చేశారు అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి గ్రామోత్సవం వైభవంగా జరిగింది.

# మార్చి 9 నుంచి తిరుమల శ్రీవారి తెప్పోత్సవాలు



## పలు సేవలు రద్దు

తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు టీటీడీ వివరాలను పేర్కొంది. మార్చి 13వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరుగనున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తెప్పోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు ఈవో ఆదేశించారు. తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలపై టీటీడీ ప్రకటన చేసింది. మార్చి 9నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపింది. రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య తెప్పోత్సవాలు జరగనున్నాయి. పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు.

శ్రీవారి ఆలయ పుష్కరిణిలో నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి గురువారం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తెప్పోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 9వ తేదీన శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు.

రెండవ రోజు మార్చి 10న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు.

మూడవరోజు మార్చి 11న శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు.

నాలుగో రోజు మార్చి 12న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 13వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

రాత్రి 7 నుండి 8 గంటల మధ్య తెప్పోత్సవాలు జరగనున్నాయి.

## ఆర్జిత సేవలు రద్దు....

శ్రీవారి తెప్పోత్సవాల కారణంగా టీటీడీ కీలక ప్రకటన చేసింది. మార్చి 9, 10వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేసింది.

వేసవి ఏర్పాట్లపై ముందస్తు చర్యలు:

తిరుమల శ్రీవారి దర్శనార్థం వేసవిలో విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో గురువారం వేసవి సెలవుల యాత్రికుల రద్దీకి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ.... మొదటి ఘాట్ రోడ్డులోని అక్కగార్ల గుడి, శ్రీవారి సేవా సదన్, తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పెయింట్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిలో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.

యాత్రికుల అవసరాలను తీర్చడానికి తగినంత లడ్డూల బఫర్ స్టాక్‌ను ఉంచాలని ఆలయ అధికారులకు సూచించారు. యాత్రికుల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను తగినంత నిల్వ ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు.